# ఆషూరాఅ ఉపవాసం విశిష్ఠత

﴿ فضل صيام يوم عاشوراء ﴾

[ తెలుగు – Telugu – تلغو ]


ఇస్లామీయ ధర్మప్రచార కేంద్రం, రబ్వహ్

**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్విమర్శ :** షేఖ్ నజీర్ అహ్మద్



islamhouse.com

2009 - 1430

# ﴿ فضل صيام يوم عاشوراء ﴾

« باللغة التلغو »

المكتب التعاوني للدعوة و توعية الجاليات بالربوة

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

islamhouse.com

2009 - 1430

فضل صيام يوم عاشوراء

# ఆషూరాఅ రోజు ఉపవాసం యొక్క విశిష్ఠత

ఆషూరాఅ రోజు (ముహర్రం నెల 10వ తేదీ) ఉపవాసం గురించి అడిగిన ప్రశ్నకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారని అబూ ఖతాదహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖించినారు:

أَحْــتَــسِــبُ عَــلَــى اللهِ أَنْ يُّــكَــفِّــرَ السَّــنَــةَ الَّــتِــي قَــبْــلَــهُ (مسلم)

"ఆషూరాఅ రోజు ఉపవాసానికి ప్రతిఫలంగా క్రితం సంవత్సరపు పాపాలు మన్నిస్తాడని నేను అల్లాహ్ నుండి ఆశిస్తున్నాను."

## ఆషూరాఅ దినమున ఉపవాసం పాటించే పద్ధతి:

ఆషూరాఅ రోజు ఉపవాసం యొక్క మూడు పద్ధతులను కొందరు ఇస్లామీయ పండితులు ఇలా తెలిపినారు.

1. ఆషూరాఅ రోజు (ముహర్రం 10వ తేదీ) ఉపవాసంతో పాటు, దాని ముందు రోజున లేదా దాని తరువాత రోజున కూడా ఉపవాసం ఉండటం.
2. కేవలం ఆషూరాఅ రోజున (ముహర్రం నెల 10వ తేదీన) మాత్రమే ఉపవాసం ఉండటం.
3. ఆషూరాఅ రోజు (ముహర్రం 10వ తేదీ) ఉపవాసంతో పాటు, దాని ముందు రోజు (ముహర్రం 9వ తేదీ) మరియు దాని తరువాత రోజులలో (ముహర్రం 11వ తేదీలలో) కూడా ఉపవాసం ఉండటం. అంటే వరుసగా మూడు రోజులు (ముహర్రం నెల 9, 10 మరియు 11వ తేదీలు) ఉపవాసం పాటించడం.

**గమనిక:** కేవలం ఆషూరాఅ రోజున మాత్రమే ఉపవాసం ఉండటంలో ఎలాంటి తప్పూ లేదు. దీనికి ఆధారం షేఖ్ ముహమ్మద్ బిన్ సాలెహ్ అల్ ఉథైమిన్ (రహిమహుల్లాహ్) యొక్క ఫత్వా.

## ఆషూరాఅ దినమున ఉపవాసం ఎందుకు ఉండవలెను:

ఆషూరాఅ దినమున అంటే ముహర్రం 10వ తేదీన అల్లాహ్ తన ప్రవక్త మూసా అలైహిస్సలాం ను మరియు ఆయన ప్రజలను, ఫిరౌను మరియు అతడి ప్రజల దౌర్జన్యం నుండి

రక్షించినాడు. కాబట్టి దీనికి కృతజ్ఞతగా ఉపవాసం ఉండవలెను – కేవలం అల్లాహ్ కోసం మాత్రమే.

## ఆషూరాఅ రోజు ఉపవాసం - కొన్ని ప్రయోజనాలు:

1. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తూ ఆషూరాఅ దినము యొక్క ఉపవాసం పాటించడం ఉత్తమం.
2. ఆషూరాఅ రోజు (ముహర్రం 10వ తేదీ) కంటే ఒక రోజు ముందు లేదా ఒక రోజు తరువాత కూడా ఉపవాసం ఉండటం ఉత్తమం.
3. ఈ రోజు చాలా శుభమైనది. పూర్వం నుండే దీని పావనత్వం మరియు ఔన్నత్యం ప్రసిద్ధి గాంచియున్నది.
4. పూర్వ సమాజములలో నెలల నిర్ణయం ఇంగ్లీషు క్యాలెండరును బట్టి కాక, చంద్రుడి గమనాన్ని బట్టి జరిగేదని స్పష్టమవుతున్నది. ఎందుకంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపి ఉన్నారు – అల్లాహ్ ముహర్రం 10వ తేదీన ఫిరౌను మరియు అతడి సహచరులను వినాశం చేసినాడు. మరియు ప్రవక్త మూసా అలైహిస్సలాం మరియు అతని సహచరులకు ఆ రోజున విజయం ప్రసాదించినాడు.
5. ఆషూరాఅ దినమున ఉపవాసం ఉండటమనేది రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం యొక్క సున్నతు (విధానం) నుండి స్పష్టంగా ధృవీకరించబడియున్నది. ఉపవాసం కాకుండా ఈ దినమున చేసే ఇతర చేష్టలన్నీ నూతన కల్పితాలే (బిదాఅతులే) తప్ప ఇంకేమీ కావు. అంతేకాక అవన్నీ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాలకు విరుద్ధమైనవి కూడా.

- ఒక దినపు ఉపవాసానికి బదులుగా మొత్తం ఒక సంవత్సరపు పాపాలన్నీ క్షమించివేయడమనేది అల్లాహ్ మనపై చూపుతున్న అనంతమైన కరుణకు మరియు అనుగ్రహానికి ఒక చిన్న మచ్చు తునక మాత్రమే. నిశ్చయంగా అల్లాహ్ సాటిలేని అనుగ్రహం కలవాడు.

- ఓ నా సోదరులారా! ఈ అనుగ్రహాన్ని చేజిక్కించుకోవటానికి సిద్ధపడండి. తమ నూతన సంవత్సరాన్ని అల్లాహ్ కు విధేయత చూపటంలో, దానధర్మాలు చేయటంలో మరియు పుణ్యాలు సంపాదించటంలో పోటీపడుతూ ప్రారంభించండి. పుణ్యాలు, మంచిపనులు తప్పకుండా పాపాలను, చెడుపనులను చెరిపివేస్తాయి.

(ఈ విషయాలు షేఖ్ ముహమ్మద్ బిన్ సాలెహ్ అల్ ఉథైమిన్ రహిమహుల్లాహ్ (الضياء اللامع) నుండి మరియు షేఖ్ సాలెహ్ అల్ ఫౌజాన్ హఫిజహుల్లాహ్ యొక్క (الخطب المنبرية) నుండి తీసుకోబడినవి.)